క్లుప్తంగా

'ఆడుదాం ఆంధ్ర' ఎంపిక పోటీలు

తిరుపతి అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 2వ తేదీ నుంచి ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర పోటీలకు లోగో, మస్కట్ డైన్ కోసం ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అధికారి మురళీకృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో పాల్గొనే వారు 7వ తేదీలోపు స్పోర్ట్స్.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండో బహుమతి రూ.30 వేలు, మూడో బహుమతిగా రూ.20 వేలు ఇస్తామని పేర్కొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

తిరుపతి క్రైం: నగరంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని గురువారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ శాఖ ఎస్పీ ఈశ్వర్‌రెడ్డి కథనం మేరకు.. చింతలచేనులో 54.70 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు సమాచారం రావడంతో తమ సిబ్బంది స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ.1,94,820 ఉంటుందన్నారు. రైల్వే కాలనీ చెందిన అద్దంకి కిషోర్‌కుమార్‌పై కేసు నమోదు చేసి ఈస్ట్ పోలీస్ స్టేషన్లో అప్పగించామన్నారు. బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్లో భద్రపరిచినట్లు వెల్లడించారు.

ఇద్దరికి గాయాలు

చంద్రగిరి(తిరుపతి రూరల్): పనపాకం సమీపంలో గురువారం స్కూటర్‌ను లారీ ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు. పాకాల మండలం దామలచెరువుకు చెందిన బాలాజీ, సుధాకర్ గురువారం సాయంత్రం బైక్‌లో తిరుపతి బయలుదేరారు. పనపాకం సమీపంలో లారీ ఢీకొని వెళ్లిపోయింది. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు 108లో తిరుపతి రుయాకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హిమబిందు తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
Ashok Leyland జనరేటర్ కంపెనీ నందు Marketing చేయుటకు డిగ్రీ చదివి అనుభవం కలిగిన వారు వెంటనే కావలెను
✆ 9347107395

కీళ్లపూడిలో ఉద్రిక్తత



పెద్దాటూరు మండలం కీళపూడి వద్ద బాలిక హేమావతి మృతదేహంతో రోడ్డుపై రస్తారోకో చేస్తున్న బాధితులు



కీళపూడి వద్ద రోడ్డుపై ఆందోళనకారులను పక్కకు లాగుతున్న పోలీసులు

మృతుని బంధువుల ఆందోళన

- నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్
- శవంతో జాతీయరహదారిపై రాస్తారోకో
- అడ్డుకున్న పోలీసులు

పిచ్చాటూరు: మండలంలోని కీళపూడిలో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ బిడ్డ మృతికి కారకులైన నిందితులను అరెస్ట్ చేయాలంటూ వివాహిత హేమావతి బంధువులు గురువారం ఆందోళన చేపట్టారు. కీళపూడిలో 16 ఏళ్ల బాలిక నిప్పంటించుకుని తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించిన సంగతి తెలిసిందే. పోస్టుమార్టం పూర్తిచేసి శవాన్ని గురువారం బంధువులకు అప్పగించారు. మృతదేహాన్ని కీళపూడికి తీసుకొచ్చిన బంధువులు భర్త ఇంటి వద్ద ఉంచారు. భర్త, అత్తమామలు వచ్చి అంత్యక్రియలు నిర్వహించాలని పట్టుబట్టారు. పరారీలో ఉన్న అత్తమామలను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అంతవరకు శవాన్ని ఇక్కడే ఉంచుతామని భీష్మించుకున్నారు. రెండు రోజుల్లో వారిని అరెస్టు చేసి కోర్టుకు అప్పగిస్తామని పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఆందోళనాకారులు వినిపించుకోలేదు. అనంతరం హేమావతి బంధువులు జాతీయ రహదారిపైకి తీసుకొచ్చి రాస్తారోకో నిర్వహించారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రాస్తారోకో కొనసాగింది. జాతీయ రహదారికిరువైపులా సుమారు ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. పుత్తూరు, సత్యవేడు సీఐలు సురేష్‌కుమార్, శివకుమార్‌రెడ్డి తోపాటు ఇద్దరు సీఐలు, ఆరుగురు ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో ఆందోళనకారులను రోడ్డుపై నుంచి పక్కకు లాగేశారు. శవాన్ని పోలీసులే రోడ్డు నుంచి పక్కకు తప్పించారు. ఈ సమయంలో పోలీసులు, ఆందోళనకారుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. మళ్లీ శవాన్ని భర్త ఇంటి వద్దకు తీసుకెళ్లి చర్చలు జరిపారు.

మృతురాలి కడుపులో కవలలు

మైనర్ బాలిక హేమావతి కడుపులో ఇద్దరు కవల పిల్లలు విగతజీవులుగా ఉన్నట్లు పోస్టుమార్టంలో వెల్లడైంది. ఈ ఇద్దరు పిల్లలను శవంతో పాటు మూటగట్టి ఉంచినట్లు తెలియడంతో బంధువులు, స్థానికు కళ్లు చెమ్మగిల్లాయి. బాలిక తల్లిదండ్రులు, సోదరుని ఆర్తనాదాలు చూసి పోలీసులు సైతం చలించిపోయారు.

> **రెండు రోజుల్లో పట్టుకుంటాం**
> కీళపూడిలో బాలిక మృతి కేసులో నిందితులను రెండు రోజుల్లో పట్టుకుంటాం. కోర్టులో హాజరు పరిచి చట్టపరమైన శిక్ష పడే ప్రయత్నం చేస్తాం. పెద్ద సెక్షన్‌లతో కేసు నమోదు చేశాం. మృతురాలి భర్తతో పాటు అతని తల్లిదండ్రుల పాత్ర ఏమైనా ఉన్నట్లు విచారణలో తేలితే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఇందులో బాధితులకు ఎలాంటి అనుమానం వద్దు. – శ్రీనివాసరావు, డీఎస్పీ, పుత్తూరు

అమృత ఆహారాన్ని భుజిద్దాం



ఆరోగ్య పరుగు ర్యాలీ చేపడుతున్న నిర్వాహకులు, ప్రకృతి వ్యవసాయ ప్రేమికులు

- నేటి నుంచి మూడు రోజుల ఆర్గానిక్ మేళా

తిరుపతి కల్చరల్: రోజూ గోఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో అమృతతుల్యమైన ఆయుష్షు, ఆరోగ్యం పొందవచ్చని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు తిరుపతిలో ప్రారంభం కానున్న రాయలసీమ ఆర్గానిక్ మేళాను పురస్కరించుకొని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీదేవి కాంప్లెక్స్ నుంచి ఇస్కాన్ రోడ్డులోని టీటీడీ మైదానం వరకు ఆరోగ్య పరుగు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రైతులు పండించిన పలు రకాల కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు ప్రదర్శిస్తూ ఆకట్టుకున్నారు. ఈ ర్యాలీని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకుడు కుమారస్వామి ప్రారంభించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా నేడు ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందని, ఇందుకు తగ్గట్టుగా తాము ఎప్పటికప్పుడు తర్ఫీదునిస్తూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం రైతు సాధికారిత సంస్థ జిల్లా అధికారి మునిరత్నం మాట్లాడారు. తిరుపతి జిల్లాలో తాము 700 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ మేరకు తమ సంస్థ తరపున శుక్ర, శని, ఆదివారాల్లో టీటీడీ మైదానంలో నిర్వహించే ఆర్గానిక్ మేళా ప్రదర్శనలో అమ్మకానికి పలు రకాల ఉత్పత్తుల స్టాల్స్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజ్‌కుమార్, రవికుమార్, ప్రకృతి వ్యవసాయ నిపుణులు గంగాధరం, తిరుపతి టెర్రస్ గార్డెన్స్ కోర్ కమిటీ సభ్యుడు టీవీ.మనోహర్, కృష్ణ పాల్గొన్నారు.

వైద్యుల పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

తిరుపతి తుడా : ఎస్వీ మెడికల్ కళాశాల, రుయా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న సీనియర్ రెసిడెంట్ వైద్యుల పోస్టులు భర్తీ చేయనున్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలకు అనుగుణంగా వైద్యుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టారు. మొత్తం 67 వైద్యుల పోస్టులను వాక్ ఇన్ ఇంటర్వ్యూల ద్వారా భర్తీ చేయనున్నారు. ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో ఈనెల 7వ తేదీన ఉదయం 10 నుంచి 5గంటల వరకు అభ్యర్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు.

విభాగాల వారీగా ఖాళీల వివరాలు

అనాటమీ– 06, ఫిజియాలజీ-04, బయోకెమిస్ట్రీ -04, ఫార్మకాలజీ-06, పాథాలజీ-03, మైక్రోబయాలజీ- 05, ఫోరెన్సిక్-04, కమ్యూనిటీ మెడిసిన్-06, జనరల్ మెడిసిన్-03, జనరల్ సర్జరీ -06, రేడియో డయాగ్నోసిస్ / రేడియాలజీ -03, ఎమర్జెన్సీ మెడిసిన్ -09, రేడియో థెరపీ – 01, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ -01, కార్డియాలజీ -01, న్యూరాలజీ-01, కార్డియోథోరాసిక్ సర్జరీ / సీటీవీ సర్జరీ-01, ప్లాస్టిక్ సర్జరీ- 01, యూరాలజీ-01, న్యూరో సర్జరీ-01

అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు 2 సెట్ల జిరాక్స్ కాపీలను వెంటతీసుకురావాల్సి ఉంది. ఇతర వివరాలకు https://chittoor.ap.gov.in, https://tirupati.ap.gov.in, www.svmctpt.edu.in లేదా ఫోన్ నెంబరు : 9246991845 ను సంప్రదించవచ్చని సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

మహిళా వర్సిటీలో పవర్ స్టేషన్‌కు శంకుస్థాపన

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీ ప్రాంగణంలో 315 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, 320 కేవీ జనరేటర్ ఏర్పాటుకు గురువారం వీసీ భారతి శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ మహిళా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల, హాస్టళ్లకు విద్యుత్ సరఫరా కోసం రూ.1.45 కోట్లతో పవర్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్ రజిని, సుజాత, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇన్‌చార్జ్ ఎంపీ శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంసి కృష్ణారెడ్డి, టీబీఐ డైరెక్టర్ డాక్టర్ సూర్యకుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకులు టీడీపీ నేతలు



మాట్లాడుతున్న వాసుదేవయాదవ్

తిరుపతి కల్చరల్: డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి నేతృత్వంలో తిరుపతి నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుంటే చూసి ఓర్వలేక టీడీపీ నేతలు కుట్ర రాజకీయాలు చేస్తూ అభివృద్ధి నిరోధకులుగా మారారని టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసుదేవయాదవ్ ఆరోపించారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించి జీవోను తీసుకొచ్చినా ఆచరణలో పెట్టకుండా వదిలేసిన చరిత్ర హీనులు టీడీపీ నేతలని విమర్శించారు. టీడీపీ హయాంలో ఏనాడూ తిరుపతి అభివృద్ధి గురించి పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నేడు దగాగోరు మాటలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. టౌన్ బ్యాంకు డైరెక్టర్లు అత్తూరు సురేష్‌కుమార్‌రెడ్డి, అమరనాథరెడ్డి, మాకం చంద్ర, తాళ్లూరి ప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్వీయూలో పోలీసుల కవాతు



ఎస్వీయూలో కవాతు చేస్తున్న పోలీసులు

తిరుపతి సిటీ : యూనివర్సిటీ బంద్‌కు ప్రతిపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు గురువారం కవాతు నిర్వహించారు. తిరుపతి స్మార్ట్ సిటీలో భాగంగా నగరపాలక సంస్థ ఎస్వీ యూనివర్సిటీ మీదుగా మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. దీన్ని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు విద్యార్థుల్లో అపోహలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం యూనివర్సిటీ బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు యూనివర్సిటీ ప్రాంగణంలో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలిగేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మాస్టర్ ప్లాన్ ప్రణాళిక జీవో ఇచ్చింది టీడీపీనే



జీవోను ప్రదర్శిస్తున్న కేతం జయచంద్రారెడ్డి

తిరుపతి కల్చరల్: తిరుపతి మాస్టర్ ప్లాన్ ప్రణాళికకు సంబంధించి టీడీపీ ప్రభుత్వం 2019లో జీవో 114 ఇచ్చిందని టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి తెలిపారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాస్టర్ ప్లాన్ కోసం టీడీపీ విడుదల చేసిన జీవో ప్రతులను ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ ఆనాడు మాస్టర్ ప్లాన్ ప్రణాళికను ఆమోదించి రాష్ట్రనాటి ఆచరణలో పెట్టకుండా టీడీపీ ప్రభుత్వం వదిలేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, ఆధ్యాత్మిక నగర అభివృద్ధి, ప్రజల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి 18 మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం తలపెట్టారని తెలిపారు. 14 రోడ్లను పూర్తి చేసి ప్రజల ఆదరణ పొందారని వెల్లడించారు. ప్రస్తుతం ఎస్వీయూనివర్సిటీలో అభివృద్ధి చేయనున్న మూడు రోడ్లు కూడా అప్పటి టీడీపీ వారే ఆమోదించిన మాస్టర్ ప్లాన్ ప్రణాళికేనన్నారు. దాన్ని నేడు రాజకీయం చేస్తూ లబ్ధిపొందాలని చూడడం సిగ్గుచేటన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భూమన కుటుంబ ప్రతిష్టను తగ్గించే ప్రయత్నం చేయడమే టీడీపీ కుతంత్రమని విమర్శించారు. ఇలాంటి చౌకబారు కుట్రలను మానుకోకపోతే టీడీపీకి పుట్టగతులుండవని హెచ్చరించారు. సమావేశంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్లు మాకం చంద్రయ్య, అమరనాథరెడ్డి, సురేష్‌రెడ్డి, నేతలు మునిరామిరెడ్డి, మురళీ యాదవ్, దొడ్డారెడ్డి మురళీరెడ్డి పాల్గొన్నారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES : TIRUPATI
(AUTONOMOUS)
Accredited by NAAC in "A" grade, Accredited by NBA, New Delhi
Renigunta (M), Tirupati - 517 520
Ph.No: 9848930687. Website: www.aits-tpt.edu.in
WANTED FACULTY
Applications are invited for Professor / Associate Professor/ Assistant Professor positions in the Departments of CSE/AI/Data Science/ Machine Learning, EEE, ECE, Civil, Mechanical Engineering, English, Mathematics, Physics, Chemistry, MCA, and MBA and can be sent to email ID: aitstpt@gmail.com on or before 11.08.2023. Higher start of pay will be offered in respect of deserving candidates. Programmers: Any Degree holder with PGDCA/BCA/MCA or equivalent, having good programming skills. For Technicians in CE, ME, EEE & ECE: Diploma in related discipline or B.Tech is the eligibility.
Date: 04.08.2023 Sd/- PRINCIPAL

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COACHING
■ Anils Advaitha Neet Academy Neet Long Term Coaching అడ్మిషన్లు జరుగుచున్నవి. బాలబాలికల వేర్వేరు హాస్టల్ వసతి కలదు. Physics, Chemistry లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడును. సంప్ర ✆ 8096610738, 8096610758

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry 9381287629
■ Direct Final Year :- BA / B.Com / B.Sc / BBA / BCA / MA / M.Sc / MBA / MCA / Diploma / B.Tech / M.Tech / (Discountinued). Contact : 98481 59688.

ONE SITTING
■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL
■ B.Sc Nursing, BPT & Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ...

Real Estate

FLATS FOR SALE
■ Ready to Occupy తిరుపతి, S.V.అగ్రికల్చరల్ కాలేజ్ సమీపమున, పేరూరు గ్రామానికి దగ్గరలో రెరా మరియు తుడా అప్రూవల్ తో నిర్మించిన సిద్ధార్థ ఆవెన్యూలో 3 BHK & 2 BHK ఫ్లాట్‌లు అమ్మకమునకు సిద్ధంగా కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 96524 30332, 97008 01226.

LEASE/RENT
■ రేణిగుంట, ఒక్ వేహౌస్, శ్రీపవన కాలేజ్ ఎదురు, 8Km రోడ్ 4 ఫ్లోర్స్, ప్రతి ఫ్లోర్ 4000 sft పార్కింగ్ సౌకర్యం, కాలేజ్, హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్ అనుకూలం ✆ 9912032550, 9849268970

Services

బంగారం కొనబడును
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్, సంప్రః ✆ 98481 66555.

TOURS & TRAVELS
■ కార్తీకమాసం సందర్భంగా కాశీయాత్ర 22-11-2023, ...

Wanted
■ SPSRనెల్లూరులో Escorts ట్రాక్టర్లు ఇంప్లిమెంట్స్ మార్కెటింగ్ చేయుట కొరకు ఆయా మండలాల లో నియమించు అభ్యర్థులు కావలెను. మంచి జీతం +TA+DA+ఇన్సెంటివ్ కలదు. 8500354444.
■ తిరుపతి గాదంకి టోల్ ప్లాజా వద్ద గల Coffee Express Outlet లో పనిచేయుటకు సర్వీస్ Boys & Girls కావలెను. 14 మంది కావలెను. జీతం రూ.15,000ల వరకు ఇవ్వబడును. సంప్ర.9966149999.
■ ప్రమేయ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 86421.
■ తిరుపతి, శ్రీకాళహస్తి, నాయుడుపేట ఏరియాలో బుక్స్ మార్కెటింగ్ చేయుటకు కావలెను.కమీషన్ మాత్రమే ఇవ్వబడును. 2 వీలర్ కంపల్సరీ. ఫోన్ : 8388881980

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
Contact 9705444178 951602970

సెల్‌ఫోన్ సిగ్నల్ కోసం..



శ్రీనివాసులు (ఫైల్)

భాకరాపేట : సెల్‌ఫోన్ సిగ్నల్ కోసం భవనంపైకి ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం తలకోనలో చోటుచేసుకుంది. ఎర్రావారిపాళెం ఎస్ఐ వెంకటేశ్వర్లు కథనం.. బుధవారం రాత్రి తిరుపతి జిల్లా, తాటితోపునకు చెందిన శ్రీనివాసులు (34) తన స్నేహితులుతో కలిసి తలకోన పర్యాటక కేంద్రానికి వచ్చారు. తలకొన ఆలయ సమీపంలోని ఓ ప్రయివేటు లాడ్జీలో అద్దెకు రూము తీసుకున్నారు. స్నేహితులతో కలిసి మద్యం సేవించి సంతోషంగా గడిపారు. ఫోన్ సిగ్నల్ కోసం భవనంలోని పిట్టగోడపైకి ఎక్కి ప్రమాద వశాత్తు కాలు జారి మూడో అంతస్తు నుంచి కింద పడిపోయాడు. మృతదేహానికి తిరుపతి రుయా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఎంబీయూలో అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన



మాట్లాడుతున్న ఎంబీయూ వీసీ నాగరాజరామారావు

చంద్రగిరి(తిరుపతి రూరల్): తిరుపతి సమీపంలోని మోహన్‌బాబు యూనివర్సిటీలో అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నతమైన విద్యను బోధించి పిల్లల అభ్యున్నతికి సహకరించడమే ధ్యేయమని వైస్ చాన్స్‌లర్ నాగరాజరామారావు తెలిపారు. రంగంపేటలోని యూనివర్సిటీ దాసరి ఆడిటోరియంలో గురువారం నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీలో ఉన్న మౌలిక సదుపాయాలు, విశిష్టత గురించి వివరించారు. ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థికీ పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డాక్టర్ బీఎం సతీష్ మాట్లాడుతూ విద్యాబోధనకే పరిమితం కాకుండా శాస్త్ర, సాంకేతిక రంగాల వైపు విద్యార్థులను నడిపించేలా విద్యా ప్రణాళికను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రిజిస్ట్రార్ సారథి, డీన్లు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీమహాలక్ష్మి మహాయాగం



శోభాయాత్రలో కలశాలతో సాగుతున్న మహిళ భక్తులు



రామానుజాచార్యులకు గురువందనం సమర్పిస్తున్న ఘన్‌శ్యామాచార్యజీ మహరాజ్

తిరుపతి కల్చరల్: ప్రపంచశాంతి, మానవాళి సంక్షేమం కోసం జగద్గురు రామానుజాచార్యుల సంప్రదాయ పరంపరను సాగిస్తున్న రాజస్థాన్ ఝులారియా పీఠాధిపతి ఘన్‌శ్యామాచార్యజీ మహరాజ్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు తలపెట్టిన శ్రీమహాలక్ష్మి మహాయాగ యజ్ఞం గురువారం అత్యంత వేడుకగా ప్రారంభమైంది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమన్నారాయణ ఉత్సవర్ల పల్లకి ఊరేగింపుతో రామతులసీ కల్యాణ మండపం నుంచి సామవాయి రోడ్డులోని యాగ యజ్ఞ మండపం వరకు శోభాయాత్ర సాగింది. దీనికిముందు ఝులారియా పీఠాధిపతి ఘన్‌శ్యామాచార్యజీ మహరాజ్ ఆధ్వర్యంలో రామానుజ సర్కిల్లోని జగద్గురువు రామానుజాచార్యుల విగ్రహానికి పూజలు నిర్వహించి గురువందనం సమర్పించారు. అనంతరం శోభాయాత్రలో 225 కలశాలతో మహిళా భక్తులు, పండరీపుర వార్‌కరీ సంప్రదాయ పిల్లల ప్రదర్శన, భక్త బృంద కోలాటాలతో వివిధ రాష్ట్రాలకు చెందిన 225 మంది వేద పండితులు పాల్గొన్నారు. శోభాయాత్ర అనంతరం ప్రత్యేకంగా 225 కుండలాలతో ఏర్పాటు చేసిన హోమ మండపాల్లో పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేసి జ్వాల ప్రజ్వలన చేసి శ్రీమహాలక్ష్మి మహాయాగ యజ్ఞం ఆరంభించారు. యజ్ఞ ప్రధాన ఆచార్య కైలాస్ చంద్రస్వామీజీ, మహాయాగ కో-ఆర్డినేటర్ కుప్పాల గిరిధర్‌కుమార్ పాల్గొన్నారు.

సూక్ష్మ చిత్రాల కళాకారుడు పల్లి చిరంజీవికి డాక్టరేట్



డాక్టరేట్‌ను ప్రదర్శిస్తున్న పల్లి చిరంజీవి

తిరుపతి కల్చరల్: తిరుపతికి చెందిన సూక్ష్మ చిత్రాల కళాకారుడు పల్లి చిరంజీవి ప్రతిభను గుర్తించి బెంగళూరులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్, సైన్స్ రీసెర్చ్ యూనివర్సిటీ ఇటీవల గౌరవ డాక్టరేట్ అందజేసింది. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తనను టీచర్ వనిత ప్రోత్సహించారని, తనకంటూ ప్రత్యేకత ఉండాలనే కాఫీ పౌండర్‌తో చిత్రాలు రూపొందించడం, చింతగింజలు, బియ్యపు గింజలు, ఆవాలు వంటి వాటిపై పేర్లు చిత్రించడంతో పాటు బొమ్మలు వేయడం నేర్చుకున్నారని వెల్లడించారు. తన చిత్రాలను తిలకించిన బెంగళూరు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్, సైన్స్ రీసెర్చ్ యూనివర్సిటీ అధికారులు ఇటీవల తనకు గౌరవ డాక్టరేట్ అందజేశారని వివరించారు. మైక్రో ఆర్ట్స్‌లో ఇలాంటి గౌరవం దక్కడం ఇదే ప్రథమమని తెలిపారు. తిరుమల శ్రీవారు ఆశీస్సులతోనే తనకు ఈ అవకాశం కలిగిందని, ఈ డాక్టరేట్‌ను శ్రీవారికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. శ్రీవెంకటేశ్వర ఆర్ట్స్ సొసైటీ ద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా మైక్రో చిత్రాలపై శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నానని, ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు.

రేపు ఎంబీయూలో గ్రాడ్యుయేషన్ డే

చంద్రగిరి(తిరుపతి రూరల్): తిరుపతి సమీపంలోని మోహన్ బాబు యూనివర్సిటీలో శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ సారథి తెలిపారు. ఇందులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రో-చాన్స్‌లర్ మంచు విష్ణు, శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి పాల్గొంటారని పేర్కొన్నారు. 1,550 మంది విద్యార్థులకు పట్టాలు అందజేస్తారని వెల్లడించారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని గురువారం నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, మ్యూజిక్ డైరెక్టర్ కోటి, సినీ డైరెక్టర్ బి.గోపాల్ దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డు, ప్రసాదాలతో సత్కరించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, తిరుపతి జిల్లా
షార్ట్ టెండరు ప్రకటన
గోతాలు రవాణా నిమిత్తం స్టేజ్-1 రవాణా కాంట్రాక్టర్ నియామకము కొరకు
నెం. Lr.No.Mktg/1/Gunnies/KMS2023-24 తేది: 04.08.2023
తిరుపతి జిల్లా నందలి బఫర్ గోదాముల నుండి జిల్లాలోని నిర్దేశించబడిన రైస్ మిల్లులకు / ధాన్యం కొనుగోలు కేంద్రంలకు / ఇతర బఫర్ గోదాములకు మరియు జిల్లా వెలుపల ఉన్న ఇతర జిల్లాల స్టోరేజ్ పాయింట్‌లు / బఫర్ గోదాములకు గోతాలు క్రొత్త / పాత గోతాలు రవాణా చేయుట కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, తిరుపతి జిల్లా వారు గోతాల రవాణా కాంట్రాక్టర్‌ను (హమాలి కూలీలతో కలిపి) 04.08.2023 నుండి 31.03.2024 వరకు నియమించుటకు గాను ఆసక్తి గల అభ్యర్థుల / అసోసియేషన్లు / సంస్థల నుండి సీల్డ్ టెండర్లను కోరడమైనది.
దిగువ ఇవ్వబడిన టైం షెడ్యూలు ప్రకారము కార్యాలయ పనివేళల్లో District Civil Supplies Manager, APSCSCL, తిరుపతి వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో రూ.8,000/-లు తిరుపతిలో చెల్లుబాటు అయ్యేటట్లు చెల్లించి డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మేనేజర్ వారి కార్యాలయము, APSCSCL, తిరుపతి నుండి టెండరు డాక్యుమెంట్ వగైరాలతోపాటు టెండరు ఫారాన్ని (బదిలీ చేయబడదు) పొందవచ్చును.

టెండరు అమ్మకం	టెండరు దాఖలుకు ఆఖరి తేది	టెండరు తెరుచు తేది
04.08.2023 నుండి 08.08.2023 మధ్యాహ్నం 12.00 గం.ల వరకు	08.08.2023 మధ్యాహ్నం 12.00 గం. వరకు	08.08.2023 సాయంత్రం 04.00 గం.లు

టెండర్లు జిల్లా జాయింట్ కలెక్టర్, తిరుపతి వారి సమక్షములో టెండరు కమిటీ ద్వారా తెరువబడును. ఏ కారణం చేతనైనను టెండర్లు తెరుచు తేది సెలవు దినంగా ప్రకటించబడితే, తదుపరి పని దినమున అదే సమయానికి తెరువబడును. ఏ కారణం చూపకుండా టెండర్లలో మార్పుచేయుటకుగాని, వాయిదా వేయుటకుగాని, పూర్తిగా రద్దు పరుచుటకుగాని, జిల్లా జాయింట్ కలెక్టర్, తిరుపతి వారికి పూర్తి అధికారము కలదు. మరింత సమాచారము కొరకు సంప్రదించవలసిన నెంబర్లు: జిల్లా మేనేజర్: 7702573537, అసిస్టెంట్ మేనేజర్: 8008901711.
సం/- శ్రీ డి.కె.బాలాజీ, ఐ.ఏ.ఎస్.,
జాయింట్ కలెక్టర్ & వైస్ ఛైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, APSCSCL, తిరుపతి జిల్లా.

మాస్టర్ ప్లాన్‌తో ట్రాఫిక్‌కు చెక్

బుధవారం ఉదయం 9.20 గంటలు కావస్తోంది. చంద్రగిరి నుంచి అంబులెన్స్ బాలాజీ కాలనీ వైపు వెళుతూ ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంతో ఎస్వీయూ మొదటి గేట్ రోడ్డులోకి ప్రవేశించింది. స్పీడ్ బ్రేకర్ దగ్గర స్లో కావడంతో డ్రైవర్‌ను పలకరించగా చాతీ నొప్పితో బాధపడుతున్న వ్యక్తికి వెంటిలేటర్ ఉంచి చంద్రగిరి నుంచి స్విమ్స్‌కు తీసుకెళుతున్నానని, బాలాజీ కాలనీ, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంలో ఈ రోడ్డులో వెళుతున్నట్లు వివరించాడు. మరో 10 నిమిషాలకు రామాపురం నుంచి తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న మహిళను అంబులెన్స్‌లో అదే రోడ్డులో స్విమ్స్‌కు తరలించారు.

- అత్యవసరాల్లో సౌకర్యంగా ఎస్వీయూ–స్విమ్స్ రోడ్డు
- రాజకీయం చేయొద్దంటున్న వాహనదారులు
- అభివృద్ధిని అడ్డుకుంటే భావితరం క్షమించదు



మహాలక్ష్మీ, మొదటిగేట్ నుంచి ఆటోలో బర్డ్ హాస్పిటల్‌కు వెళుతున్న మహిళలు, కాలూరు.



చంద్రగిరి నుంచి ఎమెర్జెన్సీ రోగిని మొదటి గేట్ రోడ్డు నుంచి స్విమ్స్‌కు తీసుకెళుతున్న మరో అంబులెన్స్

తిరుపతి సిటీ : ఆధ్యాత్మిక తిరుపతి నగరం రోజురోజుకూ విస్తరిస్తోంది. జనాభా కూడా పెరుగుతోంది. దీనికితోడు తిరుమల శ్రీవారి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. వివిధ ఆస్పత్రులకు ప్రతి రోజూ వేల సంఖ్యలో రోగులు వస్తుంటారు. నగరంలో ట్రాఫిక్ సమస్య నెలకొంటుండడంతో రోగులకు తిప్పలు తప్పడం లేదు. ఈ క్రమంలో మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. 18 రోడ్ల నిర్మాణం చేపట్టారు. కొన్ని రోడ్లు ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ఎస్వీయూ నుంచి స్విమ్స్, బర్డ్, రుయా, ఎస్వీ అరవింద, టాటా క్యాన్సర్ ఆస్పత్రులను కలుపుతూ మాస్టర్ ప్లాన్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ రోడ్లపై కొంతమంది రాజకీయం చేస్తూ అపోహలు సృష్టించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో మాత్రమే రాజకీయం చేయాలని, అభివృద్ధికి అడ్డుతగిలితే భవిష్యత్ తరం క్షమించదని హెచ్చరిస్తున్నారు.

స్విమ్స్, బర్డ్, రుయా, ఎస్వీ అరవింద కంటి, టాటా క్యాన్సర్ ఆస్పత్రులకు ప్రతి రోజూ పలమనేరు, కుప్పం, చిత్తూరు, చంద్రగిరి, మదనపల్లి, పీలేరు తదితర ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు. ముఖ్యంగా నగరంలోని రోడ్లలో ట్రాఫిక్ సమస్య నెలకొంటుండడంతో అంబులెన్స్‌లు ఎస్వీయూ– స్విమ్స్ రోడ్డు ద్వారా వెళుతున్నాయి. బుధవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటలలోపు సుమారు 8 అంబులెన్స్‌లు స్విమ్స్, రుయా, ప్రసూతి ఆస్పత్రులకు వెళ్లాయి. ఇలా ప్రతిరోజూ అత్యవసర సమయాల్లో వందల సంఖ్యలో వాహనాలు ఈ మార్గం గుండా వెళుతున్నాయి.

ట్రాఫిక్‌లో ఇబ్బందులు

తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న రోగిని తుమ్మలగుంట నుంచి రుయాకు తీసుకెళుతున్నా. ఉదయం సిటీలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుంది. రోగులకు ఇబ్బంది తప్పదు. ఎస్వీయూ మొదటి గేట్ నుంచి 5 నిమిషాల్లో ఆస్పత్రికి వెళ్లిపోవచ్చు. సిటీలో ప్రజల అవసరాలకు రోడ్ల విస్తరణ చాలా ముఖ్యం. – ప్రసాద్, ఆటో డ్రైవర్, తిరుపతి

మాస్టర్ ప్లాన్ రోడ్లు అత్యవసరం




ఎస్వీయూ మొదటి గేట్ నుంచి స్విమ్స్, బర్డ్, రుయా ఆస్పత్రులను అనుసంధానిస్తూ మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణం అత్యవసరం. పేషెంట్లు, భారతీయ విద్యా భవనం విద్యార్థులు, సైన్స్ సెంటర్ సందర్శకులు ఈ రోడ్డు నుంచే వెళుతున్నారు. బాలాజీ కాలనీ నుంచి టౌన్‌క్లబ్ మీదుగా హాస్పిటల్స్‌కు చేరాలంటే 30 నిమిషాలకు పైగా పడుతుంది. – ఏజే మణి, రిటైర్డ్ ఎస్‌ఐ, తిరుపతి

శ్రీనివాస సేతు పెండింగ్ పనులు పూర్తి చేయండి



తిరుపతి తుడా: శ్రీనివాససేతు పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. ఆమె గురువారం శ్రీనివాససేతు నిర్మాణ పనులు, తనపల్లి కూడలిలోని కాస్టింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సెగ్మెంట్ ప్రమాదం కారణంగా పనులు ఆగిపోయాయని తెలిపారు. పగిలిపోయిన సెగ్మెంట్ స్థానంలో మరొకటి పూర్తి చేసి త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తిచేయాలని అఫ్కాన్స్ ప్రతినిధులను ఆదేశించారు. మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ ప్రతినిధి బాలాజీ పాల్గొన్నారు.





మాతమ్మకు సారె



అమ్మవారికి సారె తీసుకువెళ్తున్న హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: రావిళ్లవారిపల్లి పంచాయతీ బ్రాహ్మణకాల్వ ఆదిఆంధ్రవాడలో మాతమ్మ కొలుపు చేపట్టారు. గురువారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అమ్మవారికి సారె సమర్పించారు. గ్రామస్తులు ఆయనకు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, రాజేష్, భాస్కర్ యాదవ్, నరేష్, చెంగయ్య, పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

భాకరాపేట : గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్సార్ సీపీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు కొండారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన గురువారం చిన్నగొట్టిగల్లులో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి సంక్షేమ, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గృహసారథుల మండల కన్వీనర్ ఖదీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ



తిరుపతి కల్చరల్: ముబ్బు సూర్యనారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన 50 మంది మహిళలకు గురువారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఓ ప్రయివేటు హోటల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ట్రస్ట్ చైర్మన్ ముబ్బు సూర్యనారాయణరెడ్డి రాజ్యలక్ష్మి, ట్రస్ ఇన్‌చార్జ్ రహంతుల్లా, షరీఫ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలకు విశేష స్పందన

తిరుపతి రూరల్: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. తిరుపతి రూరల్ మండలం పైడిపల్లి, బ్రాహ్మణపట్టు, సప్తగిరికాలనీ, ఓటేరు పంచాయతీల్లో గురువారం శిబిరాలను ప్రారంభించారు. తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే చంద్రగిరి మండలంలోని ఎం.కొంగరవారిపల్లి, ఐతేపల్లి గ్రామాల్లో ప్రారంభించారు. తిరుపతికి చెందిన వెంకటరమణ హాస్పిటల్, ఓం హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. చంద్రగిరి ఎంపీడీవో రమేష్ బాబు, సర్పంచులు ఫాజిల్లా, భారతి రోగులకు మందులు పంపిణీ చేశారు.

స్వచ్ఛతకు ఓటు వేయండి

తిరుపతి తుడా: స్వచ్ఛ సర్వేక్షన్– 2023 పోటీల్లో ఓటు వేసి తిరుపతి నగరాన్ని అగ్రస్థానంలో నిలపాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఆమె గురువారం మీడియాతో మాట్లాడుతూ నగర ప్రజల సహకారంతోనే తిరుపతి నగరం ప్రతి ఏటా మెరుగైన ఫలితాలను సాధిస్తోందన్నారు. ఈ ఏడాది కూడా స్వచ్ఛ టీమ్‌కు మంచిగా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలన్నారు. https://sbmurban.org/feedback మీద క్లిక్ చేసి మీ మొబైల్స్‌కు వచ్చే ఓటీపీని వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మెప్మా ఆర్పీలకు తెలపాలన్నారు. మీరు ఇచ్చే సిటిజెన్ ఫీడ్ బ్యాక్ ఓట్లతో తిరుపతి నగరం మంచి ర్యాంక్‌ను సాధించేందుకు దోహదపడుతుందన్నారు.

ఎడ్యుకేషనల్ హబ్‌గా తిరుపతి



తిరుపతి సిటీ: తిరుపతి నగరం ఎడ్యుకేషనల్ హబ్‌గా పేరు పొందిందని మేయర్ శిరీష తెలిపారు. ఎంఆర్ పల్లిలో ఏర్పాటుచేసిన డాక్టర్ గిండీస్ ఐఏఎస్ అకాడమీని శనివారం ప్రారంభించారు. ఇందులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గతంలో సివిల్స్ సర్వీసెస్ కోచింగ్ కోసం ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం తిరుపతిలోనే ఐఏఎస్ అకాడమీ ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. మహిళావర్సిటీ వీసీ డి.భారతి మాట్లాడుతూ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులు మంచి శిక్షణ తీసుకుని దేశంలో అత్యున్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఎంఏ డీపీవో భాగ్యలక్ష్మి, అకాడమీ డైరెక్టర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ ఆఫీసర్‌గా అన్వేష్ రెడ్డి



తిరుపతి తుడా: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ హరికృష్ణ కాలపరిమితి ముగిసింది. ఈ క్రమంలో తిరుపతి రుయా ఆస్పత్రిలో అసిస్టెంట్ ఆర్ఎంఓగా పనిచేస్తున్న డాక్టర్ అన్వేష్ రెడ్డిని నియమించారు.

పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు



ప్రజలకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష, కార్పొరేటర్ ఆరణి సంధ్య

- మేలు చేసిన వారికి మద్దతు ఇవ్వండి : ఎమ్మెల్యే భూమన
- 19వ డివిజన్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం

తిరుపతి మంగళం : ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న పథకాలతో తమ జీవితాల్లో వెలుగులు నిండాయని 19వ డివిజన్ ఎంఆర్ పల్లి వాసులు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఓటుతో జగనన్న రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి గురువారం మేయర్ శిరీష, డివిజన్ కార్పొరేటర్ ఆరణి సంధ్యతో కలిసి 19వ డివిజన్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ప్రతి గడపకూ వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మంచి చేసిన వారికి వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి ఆదరించాలని కోరారు. పలువురు స్థానికులు మాట్లాడుతూ గతంలో పథకాల కోసం నాయకులు, అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు అర్హతే ప్రామాణికంగా జగనన్న పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఆయనకు ఓటు వేసి రుణం తీర్చుకుంటామని వెల్లడించారు. ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రంలో పథకాలు అమలవుతున్నాయన్నారు. తాము ఏ గడపకు వెళ్లినా అపూర్వ ఆదరణ లభిస్తోందని వెల్లడించారు. కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు ముబ్బు నాదమునిరెడ్డి, రేమాల బ్రహ్మానందరెడ్డి, నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, దేవదానం, తిమ్మారెడ్డి, లోకాకు ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ భరోసా



మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ యశోద, బుజ్జిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి

తిరుపతి రూరల్: అభివృద్ధి, సంక్షేమంతోపాటు విస్తృత సేవా కార్యక్రమాలతో నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి భరోసా కల్పిస్తున్నారని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం తిరుపతి రూరల్ మండలం మంగళం, పద్మావతీపురం, తిరుచానూరు, ముండ్లపూడి, అవిలాల, వేదాంతపురం, పేరూరు డివిజన్ల పరిధిలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైఎస్సార్ సీపీ బలోపేతమే లక్ష్యంగా, అన్ని వర్గాల వారికి సమన్యాయం కల్పిస్తూ కమిటీ సభ్యుల నియామకం చేపట్టాలని సూచించారు. పార్టీ ప్రతిష్టను ఇనుమడింప చేసేలా సభ్యుల పనితీరు ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును, పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యకర్తలతోపాటు ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు వేముల యశోద, విడుదల మాధవరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీవిద్య, సింగిల్ విండో అధ్యక్షుడు హేమాద్రిరెడ్డి, ఆయా డివిజన్ల అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విగ్రహానికి రూ.51 వేల విరాళం

పాకాల : శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో నిర్మిస్తున్న 54 అడుగుల సుబ్రమణ్యస్వామి విగ్రహానికి పాకాల పంచాయతీ శివశక్తి నగర్‌కు చెందిన బొల్లినేని యుగంధర్ చౌదరి, వాణి దంపతులు రూ.51 వేలు విరాళంగా ఇచ్చారు. వారిని ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి అభినందించి స్వామి వారి దర్శనం కల్పించారు. పాకాల ఇన్‌చార్జి పులికేశవమూర్తిరెడ్డి, అర్చకులు కృష్ణమూర్తి శర్మ, సిబ్బంది ప్రకాష్, మణి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పక్కాగా ఈ-క్రాప్ బుకింగ్

పాకాల :మండలంలో ఈ–క్రాప్ నమోదును పక్కాగా చేపట్టాలని ఏడీఏ మనోహర్‌బాబు తెలిపారు. ఆయన గురువారం గానుగపెంట, పెద్ద రామాపురం ఆర్‌బీకేలను తనిఖీ చేశారు. ఈ–క్రాప్ చేయకపోతే రైతులకు పంట రుణాలు, సున్నా వడ్డీ, ఉచిత పంటల బీమా, రైతు భరోసా తదితర పథకాలు అందవన్నారు. ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. ఏఓ పుష్పావతి, ఏఈఓలు రమేష్, అమీర్, వీఏఏలు ఈశ్వరి, లావణ్య పాల్గొన్నారు.

ముస్లిం, మైనారిటీల పక్షపాతి సీఎం జగన్



షాదీఖానాను పరిశీలిస్తున్న ఖాదర్‌బాషా తదితరులు

తిరుపతి కల్చరల్: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం, మైనారిటీల పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా కొనియాడారు. ఆయన గురువారం తిరుపతి ఈఎస్‌ఐ ఆస్పత్రి వద్దనున్న షాదీఖానాను పరిశీలించారు. షాదీఖానాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డితో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వయస్సు మళ్లిన చంద్రబాబు జీవితం ఒక ముగిసిన శకమని, ఆయన ఎన్ని చెప్పినా నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. పాదయాత్ర అంటే ఏమిటో, ఎందుకు చేస్తున్నాడో కూడా తెలియని పప్పు లోకేష్ అని పేర్కొన్నారు. బాబు దత్త పుత్రుడు, నిత్య పెళ్లికొడుకు పవన్ కల్యాణ్‌కు ప్రచార యావ తప్ప రాజకీయ జ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంటే యావత్ ముస్లిం, మైనారిటీలు నడుస్తారని స్పష్టం చేశారు. షాదీఖానా అధ్యక్షుడు ఎస్.ఖాదర్‌బాషా, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే.బాబు, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే.ఇమామ్, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరి, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు సిరాజ్ పాల్గొన్నారు.

'మన్యంరాజు'ను ఆదరించండి

తిరుపతి కల్చరల్: యువకుల జీవితాలను నాశనం చేస్తున్న గంజాయి నిర్మూలనే లక్ష్యంగా సందేశాత్మకంగా రూపొందించిన మన్యంరాజు చిత్రాన్ని ఆదరించాలని చిత్రం యూనిట్ సభ్యులు కోరారు. చిత్రం హీరో జీవన్, ప్రధాన విలన్ పాత్రధారి థీమాస్ అశోక్, దర్శకుడు బీఎం సోమసుందరం గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. గంజాయి వినియోగంతో జీవితంలో ఏమి కోల్పోతామో తెలియజెప్పడంతో పాటు గంజాయి నిర్మూలనకు హీరో చేసిన సాహస సంఘటనలతో అద్భుతంగా చిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. మన్యం రాజు చిత్రాన్ని శుక్రవారం పీజీఆర్ థియేటర్‌లో ఉదయం ఆటతో ప్రారంభించనున్నట్టు తెలిపారు.

మాదకద్రవ్యాలు సమాజానికి హానికరం

తిరుపతి ఎడ్యుకేషన్: మాదకద్రవ్యాలు సమాజానికి హానికరమని ఎస్‌ఈబీ సీఐ హేమంత్‌కుమార్ తెలిపారు. తిరుపతి కేటీ రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం మాదకద్రవ్యం–దుష్పరిణామం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే దృష్టి సారిస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పెట్రోన్ మేనేజర్ కె.మోహన్‌కుమార్, ప్రిన్సిపాల్ వై.ద్వారకనాథరెడ్డి, జనరల్ విభాగాధిపతి ఎస్‌వి.గౌరీశంకర్ పాల్గొన్నారు.





